# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 19 | ఏప్రిల్ | 2024 పేజీలు: 6




## ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలి

### అభ్యర్థుల నామినేషన్స్ ప్రక్రియ పటిష్ట నిఘా

### సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ లో భాగంగా జిల్లాలో రాజకీయ పార్టీ అభ్యర్థులు,పార్టీల ప్రతినిధులు,కార్యకర్తలు,ప్రజలు,పౌరులు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఒక ప్రకటనలో తెలిపినారు.అనుమతులు లేకుండా ఎవ్వరుకు కూడా ర్యాలీలు,సభలు,సమావేశాలు నిర్వహించకూడదు అని హెచ్చరించారు.నామినేషన్ల కేంద్రాలు నల్గొండ జిల్లాలో ఉన్నప్పటికీ జిల్లా వ్యాప్తంగా నిఘా కట్టుదిట్టం చేశాం అని తెలిపినారు.ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలు చేస్తామని,ఉల్లంఘనలకు పాల్పడితే చట్టప్రకారం కేసులు తప్పవు అన్నారు.ఎన్నికల కేసులు ఒక సారి నమోదైతే భవిష్యత్తులో సమస్యలు వస్తాయని గుర్తు చేశారు.




# 'గ్యారంటీ' మంత్రం

### పార్లమెంట్ పోరులో హస్తం వ్యూహాత్మక అడుగులు

### ఐదు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ ధీమా

### మహిళల ఓట్ల పైనే భారీ ఆశలు

### గ్యారంటీలూ కలిసొచ్చే అంశంగా భావిస్తోన్న హస్తం

### బూత్ స్థాయి ఓట్లను బట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో సీఎం టికెట్ల హామీ

నిడమానూరు,ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి): పార్లమెంట్ పోరులో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తోన్న ఎత్తులకు పైఎత్తులు వేస్తోన్న కాంగ్రెస్ మరోవైపు గెలుపు అంశాలు.. అంచనాలపైనా లెక్కలేసుకుంటోంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాకా అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో ఏ మేరకు ఓట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయంటూ సీఎం, టీపీసీసీ ముఖ్య నేతలు రాష్ట్ర మంత్రులు, వివిధ కార్పొరే షన్ చైర్మన్లు... సీనియర్ నేతల ద్వారా ఆరా తీస్తున్నారు.. ఇప్పటికే అమలులో ఉన్న ఐదు గ్యారంటీలు.. మేనిఫెస్టోలో ఏఐసీసీ ప్రకటించిన ఐదు న్యాయ్ గ్యారంటీలే

పార్లమెంట్ ఎన్నికల్లో తమను గట్టెక్కిస్తాయనే ధీమాతో

ఉన్న టీపీసీసీ వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ముఖ్యంగా అధికార పగ్గాలు చేపట్టిన వంద రోజుల్లోనే సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది.

**మహిళల ఓట్లపై కాంగ్రెస్ ఆశలు..**

అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన వెంటనే లోక్ సభ ఎన్నికలకు సమాయత్తమైన కాంగ్రెస్ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడింది. ఇందులో భాగంగా ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు లబ్ది చేకూర్చే పథకాలకు శ్రీకారం చుట్టి వారి ఓట్లు సాధించేలా వ్యూహాలు రచించింది. ఈ మేరకు అమలు చేసిన గ్యారంటీల ద్వారా ఎంత మంది లబ్ది పొందారో లెక్కలేసి ప్రచారపర్వానికి తెరలేపింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో 39.73 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించినట్లు ప్రచారం నిర్వహిస్తోంది. ఇదే పథకం కింద రాష్ట్రంలో 40లక్షల కుటుంబాలకు రూ. 500కే గ్యాస్ సిలిండర్

..మిగతా 2లో



## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనే ఉద్యోగులు ఈనెల 22లోగా ఫారం- 12 ను సమర్పించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన

నల్లగొండ ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి): పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనే ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు ఈనెల 22లోగా ఫారం- 12 ను సమర్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. 22 తర్వాత సమర్పించే ఫారాలు పరిగణనలోకి తీసుకోబడవని ఆమె స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ పై గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులకు ఉద్దేశించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లోక సభ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఇదివరకే ఉద్యోగులు వారి పేర్లను, ఇతర వివరాలను సమర్పించిన వారందరూ తక్షణమే ఓటరు గుర్తింపు కార్డు,డ్యూటీ ఆర్డర్ ఇతర వివరాలతో ఫారం- 12డి ని సమర్పించాలని అన్నారు. హెూమ్ వోటింగ్ లో భాగంగా వృద్ధులు, వికలాంగులు అత్యవసర సేవలు అందించే వారికి ఫారం 12-డిని, అదేవిధంగా ఎన్నికల విధులలో ఉండే అధికారులు, సిబ్బంది, పోలీసులు, డ్రైవర్లు, వీడియో

..మిగతా 2లో

## తెల తెల వారంగా ప్రచారం షురూ చేసిన ఎంపీ అభ్యర్థి కుందూరురఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్

### వాకర్స్‌తో కలిసి నడుస్తూ... క్రీడాకారులతో కలిసి ఆడుతూ...!

### చిరు దుకాణదారుల సమస్యలు వింటూ.... వారికి భరోసా ఇస్తూ...!!

### వినూత్నంగా ప్రచారం ప్రారంభించిన కుందూరు రఘువీర్ రెడ్డి



2

## ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి

### నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో మంత్రి ఉత్తమ్ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యేలు పద్మావతి జై వీర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే చంద్రావు సిపిఐ నాయకులు గన్నా చంద్రశేఖర్,




2

# ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి

బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుంది
బిజెపి గెలిస్తే మైనార్టీలకు ప్రమాదం
పార్లమెంటులో మీ గొంతు వినిపించాలంటే రఘువీరారెడ్డిని గెలిపించాలి
భారతదేశంలోనే అత్యధిక మెజార్టీతో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలి
మతోన్మాద శక్తి మోడీ నీ చిత్తుగా ఓడించాలి
కమ్యూనిస్టులు కలిసి రావడం అభినందనీయం
ఎంపీగా పార్లమెంటులో బిజెపిని గడగడలాడించా
హైవే ,రైల్వే, ధాన్యం కొనుగోళ్ల కోసం పార్లమెంటులో పోరాడినా
కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో సుస్థిర పాలన




కోదాడ టౌన్ ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి): భారతదేశంలో ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. గురువారం కోదాడ పట్టణంలోని దేగ బాబు ఫంక్షన్ హాల్ లో కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల నల్గొండ పార్లమెంట్ ఎన్నికల సన్నహక సమావేశంలో ఆయన ఉద్వేగంతో ప్రసంగించారు బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో మైనార్టీలకు రక్షణ లేకుండా పోతుంది అన్నారు. మోడీ మతతత్వ ఫాసిస్టు విధానాలకు గుణపాఠం చెప్పి చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. భారతదేశంలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని రికార్డు స్థాయి మెజార్టీలో గెలిపించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ అభ్యర్థి పద్మావతిని రికార్డు మెజార్టీతో గెలిపించారని కార్యకర్తలకు నాయకులకు రుణపడ



## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనే ఉద్యోగులు ఈనెల 22లోగా ఫారం- 12 ను సమర్పించాలి

మొదటి పేజీ తరువాయి...

గ్రాఫర్లు, వివరాలను సమర్పించాలని ఈనెల 22లోగా వీటిని సమర్పించాలని ఆమె పునరుద్ఘాటించారు. జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారి శ్రీదేవి, జిల్లా ఎన్నికల శిక్షణ రిసోర్స్ పర్సన్ తరాల పరమేష్ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులకు రీసోర్స్ పర్సన్ ఫారం 12 పంపిణీ, పూర్తి చేసిన ఫారాల సమర్పణ, జత చేయాల్సిన ధ్రువపత్రాలు , నిర్దేశించిన సమయం, తదితర వివరాలను క్షుణ్ణంగా ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వివరించారు.



## నూతన కమిటీ ఎన్నిక



నడిగూడెం, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి: నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా ఎస్కే నాగుల్ మీరా కార్యదర్శిగా ఎస్కే నభి ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు మండల కార్యదర్శి చిక్కుల్లో ఉపేందర్ మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు నడిగూడెం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శిగా మరియు భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు లాల్ సాహెబ్ గారు నూతన గ్రామ కమిటీ సభ్యులు రసూల్ మీరా సాహెబ్ గంజి వెంకన్న రహీం మస్తాన్ జమాల్ షరీఫ్ పాపయ్య ఎల్లయ్య నక్క చంద్రం కుర్రిపాటి వెంకన్న భద్రయ్య సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది

# 'గ్యారంటీ' మంత్రం

మొదటి పేజీ తరువాయి...

పొందుతున్నట్లు, అలాగే గృహజ్యోతి పథకం కింద రాష్ట్రంలో 42లక్షల కుటుంబాలు రెండొందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ బ్ది పొందుతున్నట్లు, చేయూత పథకం కింద రాష్ట్రంలో 91లక్షల కుటుంబాలకు ఆరోగ్య శ్రీ పథకం కింద రూ.10 లక్షల విలువ చేసే ఉచిత వైద్యం అందుతున్నట్లు, ఇంది రమ్మ ఇండ్ల పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 4.5లక్షల ఇండ్ల నిర్మాణం జరుగుతున్న ట్లు కరపత్రాలు సిద్ధం చేసి ఊరూవాడా ప్రచారం నిర్వహిస్తోంది.ప్రచారం కోసం పార్టీ శ్రేణులకు కీలక సూచనలు కూడా చేసింది.

**-గెలుపు కోసం సీఎం వ్యూహాలు..**

మరోవైపు..ఇటీవల 39 కార్పొరేషన్లకు చైర్మన్లను ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన వారికి ఆయా పదవులు అప్పగించారు. ఇప్పుడు లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండడం, అధిష్ఠానం సైతం రాష్ట్రం నుంచి ఖచ్చితంగా 15 సీట్లు ఆశిస్తుండడంతో ఈ పోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 15న నారాయణపేటలో జరిగిన జనజాతరలో ప్రసంగించిన సీఎం.. పార్లమెంట్ ఎన్నికలుముగిసిన మూడు నెలల్లోపే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తానని ప్రకటించారు. ఇందులో లోక్ సభ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన వారిని గుర్తించి వారికి టికెట్లు




ఇచ్చి గెలిపించుకుంటామన్నారు. బూత్ స్థాయిలో పోలైన ఓట్లను ప్రామాణికంగా తీసుకుని ఆ ఎన్నికల్లో టిక్కెట్లు ఇస్తామని భరోసా ఇచ్చారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త తమ తమ గ్రామం, బూత్ స్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు పడేలా చొరవ తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పాలన, ఆరు గ్యారంటీల అమలుతో ఇప్పటికే ఫుల్ జోష్ లో ఉన్న పార్టీ కార్యకర్తలు సీఎం ఇచ్చిన హామీతో ఇప్పటికే రంగంలో దిగి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కాగా కాంగ్రెస్ అమలు చేసిన ఐదు గ్యా రంటీలు, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనను నమ్ముతోన్న ప్రజలు దేశ రాజకీయాల్లో కీలకంగా మారిన పార్లమెంట్ ఎన్నిక ల్లో ఎలాంటి తీర్పు ఇస్తారోననే ఆసక్తి నెలకొన్నది.

## తెల తెల వారంగా ప్రచారం షురూ చేసిన ఎంపీ అభ్యర్థి కుందూరురఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్

**వాకర్స్ తో కలిసి నడుస్తూ...**
**క్రీడాకారులతో కలిసి ఆడుతూ...!**
**చిరు దుకాణదారుల సమస్యలు వింటూ....**
**వారికి భరోసా ఇస్తూ...!!**
**వినూత్నంగా ప్రచారం ప్రారంభించిన కుందూరు రఘువీర్ రెడ్డి**

మిర్యాలగూడ, ఏప్రిల్ 17, ( ప్రజా జ్యోతి ): నేటి నుండి పార్లమెంట్ ఎన్నికలకు నామినేషన్ ఘట్టానికి తెర తీయనుండగా.... గురువారం తెలతెలవారుతుండగానే... నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి మిర్యాలగూడ పట్టణంలో వినూత్న ప్రచారం షురూ చేశారు. స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయకులతో కలిసి ట్రాక్ సూట్ ధరించి ఎన్ఎస్పి మైదానంలో



వాకర్స్ తో కలిసి నడుస్తూ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. వాకర్స్ కోసం ప్రత్యేక నడకదారి నిర్మించాలని, అర్ధాంతర పనులతో నిలిచిపోయిన స్టేడియాన్ని సుందరీకరించాలని ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తాను ఎంపీగా గెలిచిన వెంటనే పనులు మొదలు పెడతానని వారికి భరోసా ఇచ్చారు.



అనంతరం సమీపంలోని బాక్సింగ్,బ్యాట్మెంటన్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులతో కలిసి సరదాగా వారు కూడా ఆటలాడారు. కాంగ్రెస్ ప్రజా పాలనపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం రైతు బజార్లో కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారుల వద్దకు చేరుకొని ఓట్లను అభ్యర్థించడంతోపాటు వారి సమస్యలను అడిగి తెలుసుకుని భరోసా కల్పించారు. సాగర్ రోడ్ లో ఉన్న మిర్యాలగూడలో పేరుగాంచిన సంతోష్ టీ స్టాల్ వద్ద తేనీరు సేవించి పట్టణవాసులతో ముచ్చటించారు. అభ్యర్థి కొందరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అమలు చేస్తున్న 6 గ్యారంటీ లతోపాటు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతామన్నారు. రైతులకు రుణమాఫీ ఆగస్టు 15 వరకుఅమలు చేస్తామన్నారు.ఏళ్ల తరబడి ముందుకు సాగని ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేస్తామన్నారు. పెండింగ్ లో ఉన్న ఎత్తిపోతల పథకాలు అన్నిటిని ప్రజలకు భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తామన్నారు. ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా అనుకోని అతిథిలా ప్రత్యక్షమైన యువనేత కుందూరు రఘువీర్ రెడ్డి ని చూసి ముచ్చటపడ్డారు. ప్రజల్లో మమేకం కావటంలో తండ్రి జానారెడ్డి ధోరణిని పునికి పుచ్చుకున్నాడంటూ పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ ఆనందం వ్యక్తం చేశారు.వారి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, పొదిల శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ప్రశాంత్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి

**గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

**ఆర్. వెంకట్ రెడ్డి**

**ఎం వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్**



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కు గురై 6వ తరగతి చదువుచున్న విద్యార్థి సీహెచ్ ప్రశాంత్(12) గత ఆరు రోజులుగా చికిత్స పొందుతూ మృతిచెందడం అత్యంత బాధాకరమైన విషయని, ఎం.వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్. వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం పోచంపల్లి మండలంలోని జిబ్లక్ పల్లి గ్రామంలో ప్రశాంత్ తల్లిదండ్రులను, తాత, నానమ్మ, అమ్మమ్మ, మేనమామలను కలిసి ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న రాత్రి హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కావడంతో ఇప్పటివరకు 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 982 హాస్టల్స్, ఎస్సీ, బీసీ, మైనారిటీల గురుకుల పాఠశాలల్లో దాదాపు 5,58,923 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని ఆయన తెలిపారు.హాకొన్ని గురుకులాల హాస్టల్ పరిస్థితి, విద్యార్థుల పరిస్థితి మరీ దయనీయమైన స్థితిలో ఉన్నాయని ,ఆర్భాటంగా గురుకులాలు ఏర్పాటు చేయడం, ఉన్న వాటిని జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం చేసారు కానీ ఉపాధ్యాయులను నియమించే ప్రక్రియను, మౌలిక వసతుల కల్పనను గాలికి వదిలి వేసారని ఆరోపించారు. గురుకులాల్లో మౌలిక వసతుల కల్పనను గాలికి వదిలి వేసారని ఆయన అన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో 76శాతం గురుకులాలు అర కొర వసతులతో అద్దె భవనాలలో నడుస్తున్నాయని ( బి. సి 119 కి 103, మైనారిటీ 204 కు 190 ,ఎస్.సి 238 కు 136 అద్దె భవనాలలో). కే జీ బి వి ల్లో ఉన్న 1,00,536 మంది పిల్లలు మౌలిక సదుపాయాలు లేక చాల ఇబ్బందుల్లో ఉన్నారని ఆయన తెలిపారు. రోజుకు మూడు పూటలు భోజనానికి కలిపి మొత్తం 30 రూపాయలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం నాణ్యమైన పోషక ఆహారాన్ని అందించేందుకు బడ్జెట్ ను పెంచాలని, మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు వేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లలో అనుసరించాల్సిన ప్రమాణాలపై నిర్దిష్టమైన విధి విధానాలు రూపొందించాలని, అవి ఖచ్చితంగా అమలు అయ్యేలా తగిన పర్యవేక్షణా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని , ప్రత్యేక కమిషన్ ను వేసి గురుకుల పాఠశాలల తీరును పర్యవేక్షించాలని, ముఖ్యమంత్రి స్థాయిలో సమీక్షలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఆయన వెంట బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొండారి వెంకటేష్, సామాజిక ఉద్యమ నాయకురాలు బుద్దుల సునీత తదితరులు ఉన్నారు.

## యువతి అదృశ్యం

**స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మేనమామ**



నడిగూడెం, ఏప్రిల్ 18,( ప్రజా జ్యోతి ): యువతి కనిపించడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా మోతె మండలం పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన పోతురాజు అఖిల 22 అనే ముదిరాజు కులానికి చెందిన యువతి బుధవారం రోజున నడిగూడెం మండలం వేణుగోపాలపురం గ్రామానికి చెందిన అల్లి గురుజీ మేనమామ స్వగృహానికి శ్రీరామ నవమి పండగ సందర్భంగా ఇంటికి వచ్చిందే రోజు మధ్యాహ్నం మూడు గంటల సమయం నుంచి కనిపించుటలేదని మేనమామ అయినటువంటి అల్లి గురుజీ స్థానిక (నడిగూడెం) పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ కోన సాగిస్తున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.



## శ్రీ సాయి గ్లోబల్ మల్టీ బ్రాండ్ సర్వీస్,వీల్ కేర్ కార్ సెంటర్ ప్రారంభం

**సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి): వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని జనగం ఎక్స్ రోడ్డు సమీపంలో గల శ్రీ సాయి గ్లోబల్ మల్టీ బ్రాండ్ సర్వీస్, వీల్ కేర్ కార్ సెంటర్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించి మాట్లాడారు.సూర్యాపేట జిల్లా దినదినాభివృద్ధి చెందుతుందని,అన్ని రకాల కార్ సెంటర్లకు సర్వీసు ఉపయోగపడుతుందని ఇలాంటి కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమని తెలిపారు.యువతకు ఇలాంటి సెంటర్లు పెట్టడం వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.జిల్లాలో ఇంత పెద్ద సర్వీస్ సెంటర్ జిల్లా ప్రజల కే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కార్లకు కూడా సర్వీస్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ రెడ్డి,డిఎస్పీ జి.రవి,సిఐ రాజశేఖర్,ఉన్నం సత్యనారాయణ,శంకర్ చౌదరి,బాలాజీ నాయక్,గుడిపూడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఫణిగిరిలో ఉన్న బౌద్ధ శిల్పా సంపదని వారసత్వ సంపదగా గుర్తించాలి

**పులిగిల్ల వీరమల్లు యాదవ్**



నాగారం ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి: ఐక్యరాజ్యసమితి జరిపే ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా బౌద్ధ క్షేత్రం ఫణిగిరిలో ఉన్నటువంటి బౌద్ధ వారసత్వ సంపద బుద్ధుని స్మారక కట్టడాలను శిల్ప సంపదలను గుర్తించి వారసత్వ శిల్ప సంపదగా గుర్తించాలని బోధిసత్వ ఫౌండేషన్ అధ్యక్షులు పులిగిల్ల వీరమల్లు యాదవ్ కోరారు ఈ సందర్భంగా వీరమల్లు యాదవ్ మాట్లాడుతూ గతంలో తెలంగాణలో ఉన్న వరంగల్ లో రామప్ప టెంపుల్ ని ఏ రకంగా నైతే వారసత్వ సంపద గుర్తించారో అదే రకంగా ఫణిగిరిలో దొరికినటువంటి స్మారక చిహ్నాలు స్థలాలు సంస్కృతిక వారసత్వం చారిత్రక కట్టడాలను అబ్బురపరిచే కళాకండాల లో వెలకట్టలేని వారసత్వ సంపద ఫణిగిరిలో ఉన్నందున ప్రభుత్వం యునెస్కో సహకారంతో వారసత్వ సంపదగా గుర్తించడానికి ఆధారాలు ఉన్నాయని తెలిపారు. మహారాష్ట్రలోని అజంతా గుహలు బౌద్ధ మత కళకండాలలో ఉన్నటువంటి రెండో శతాబ్దం దొరికినటువంటి వాటి లో ఈ రకంగా అయితే చిహ్నాలు ఉన్నాయో అంతకంటే అద్భుతమైన శిల్పసంపదం ఫణిగిరి లో ఉందని వీటిని కూడా గోల్కొండ కుతుబ్షాహీ టూంబ్స్ మాదిరిగా వారసత్వ ప్రదేశ సంపద గా బౌద్ధ క్షేత్రాన్ని గుర్తించాలి అని కోరారు ఒకప్పుడు అతిపెద్ద జాతీయ రహదారి ఉత్తర భారతదేశాన్ని దక్షిణ పదంతో కలిపి ఏకైక రహదారి మార్గం పనిగిరిలో ఉందని ఆధారాలతో యునెస్కో సందర్శించి వారసత్వ సంపదపై నివేది నివేదిక ఇచ్చి దీనిపై మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు.



## అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈ.వి.ఎంల తరలింపు

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు**




సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మొదటి ర్యాండమైజేషన్ తదుపరి ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవీఎంఎస్ పోలీస్ బందోబస్తు నడుమ వాహనాల్లో తరలించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ఆవరణలో గల ఈవీఎం గోదాం లో ఈవీఎం తరలింపు ప్రక్రియను జిల్లా ఎస్.పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక,బి.ఎస్. లతలతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా రెజర్వ్ 25 శాతం తో బి.యు లు 1500,సి.యు లు 1500,అలాగే 40 శాతం రిజర్వ్ తో 1680 వివి ప్యాడ్ లు అసెంబ్లీ సెగ్మెంట్ల ఏ.ఆర్.ఓ ల ఆధ్వర్యంలో పోలీస్ భద్రత నడుమ వాహనాల్లో తరలించడం జరిగిందని అలాగే ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లో భద్రత తదుపరి రెండో ర్యాండమైజేషన్ నిర్వహణ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ లు సూర్యాపేట వేణు మాధవ్,కోదాడ సూర్యనారాయణ,హుజూర్ నగర్ శ్రీనివాస్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు,తహశీల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్మార్గంలో నడవాలంటే ఆధ్యాత్మిక చింతన అవసరం

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి వెంకటేష్**

మిర్యాలగూడ, ఏప్రిల్ 17, ( ప్రజా జ్యోతి ): మానవులు సన్మార్గంలో నడవాలంటే దైనందిన జీవితంలో ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు మిట్టపల్లి వెంకటేష్ అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా గురువారం మండలంలోని చిల్లాపురం గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు సుమారు 1500 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన జీవనం సాగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సాతునూరి వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులు సాతునూరి అప్పారావు, అంజయ్య, ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జానపాటి శ్రీనివాస్, అనుముల శ్రీనివాస రెడ్డి,మల్లికంటి రేణుబాబు, పట్టణ రైస్ మిల్లర్లు గుడిపాటి నవీన్, లకుమారపు వరుణ్. కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా రథోత్సవం

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం పాత ఊరు అభయ ఆంజనేయస్వామి దేవాలయం నుండి రథోత్సవంను ప్రారంభించి పట్టణంలోని పురవీధుల గుండా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీ రామ నవమి అనంతరం ఈ రథోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. రథోత్సవంకు అడుగడుగున ప్రజలు బిందెలతో నీరు పోసి, కొబ్బరికాయలు కొట్టి ఘనంగా స్వాగతం పలికారు ఈ రథోత్సవ కార్యక్రమానికి సిఐ ధనుంజయ ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందు బస్తును ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో శ్రీరామ నవమి ఉత్సవ కమిటి సభ్యులు పసునూరి యుగేందర్ రెడ్డి, నీల లక్ష్మయ్య, మైల బుచ్చిరెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపిపి నల్లగాను జానాదవ్, శిరందాసు కృష్ణయ్య, వద్య



దేవేందర్ నాయక్, రైబస మాజీ అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, మారం రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కురి వేమన్రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసిలు శివ గౌడ్, వస్కుల తిరుపతమ్మ కాశయ్య, జగన్ నాయక్,పెద్దిశెట్టి సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కోట్ల



జగదీష్,కైసర్ ఖాన్, ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి బాలరాజ్ గౌడ్, కోశాధికారి ఆంజనేయులు, పురోహితులు పాల గణపతి శర్మ, పాల సదాశివశర్మ, దేరం జయప్రకాష్ శర్మ, గంటసాల శివప్రసాద్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

చింతలపాలెం ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :- మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశం గురువారం తూతూ మంత్రంగా నిర్వహించారు. సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులతో పాటు సగానికి పైగా అధికారులు గైర్హాజరయ్యారు. ఉన్న వారితో నామమాత్రంగానే చర్చించి సమావేశాన్ని ముగించారు. చింతలపాలెం ఎంపీడీవో నిర్లక్ష్య వైఖరితో పలు సమస్యలపై చర్చించకుండానే సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించారు. మండల సర్వసభ్య సమావేశం నిర్వహణపై పాత్రికేయులకు కనీసం సమాచారం కూడా ఇవ్వలేదు. ప్రస్తుత వేసవికాలం కావడంతో పాటు సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనలో పలు గ్రామాల్లో సమస్యలు తాండవిస్తున్నాయి. మండల సభ్య సమావేశం కేవలం సభ్యుల సంతకాల కోసమే నిర్వహించినట్టుగా ఉందని పలువురు సభ్యులు మండిపడుతున్నారు.



# ఆలేరులో బిజెపి ఇంటింటి ఎన్నికల ప్రచారం

**ఆలేరు పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న దశరథ.**

ఆలేరు, ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి): కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి అధికార ప్రతినిధి దశరథ అన్నారు. బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా బుధవారం ఆలేరు పట్టణంలోని 186, 197 బూతులలో ప్రచారం నిర్వహించారు. భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ హయాంలో దేశంలో అందరికీ సంక్షేమ పథకాలు అందించాడని ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న అయోధ్య రామ మందిరం నిర్మాణం, ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370 రద్దు, సుకన్య సమృద్ధి యోజన, మహిళలకు ఉజ్వల ఉచిత గ్యాస్, రైతులకు ఎరువుల సబ్సిడీ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధి రంగంలో ప్రపంచంలోనే గర్వపడే విధంగా తీర్చిదిద్దాడని, భవిష్యత్తులో మరిన్ని పథకాలు తీసుకురానున్నాడని, ప్రజలు మోడీకి మద్దతుగా నిలవాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు, బూతు అధ్యక్షుడు సోమయ్య, పరమన్న స్వామి, దళిత మోర్చా అధ్యక్షుడు సుక్క రాజు తదితరులున్నారు.

# విద్యుత్ షాక్‌తో కాల్వపల్లిలో మహిళా మృతి



రాజాపేట, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి ) రాజపేట మండలంలోని కాల్వపల్లి గ్రామం చెందిన కాకర్ల చంద్రకళ (55) బుధవారం సాయంత్రం విద్యుత్తు షాక్ కు గురై మృతి చెందింది. సరిగా లేని ఇంట్లోని కరెంటు మోటార్ వైరు ముట్టుకోవడంతో కువిద్యుత్ షాక్ తో మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. భర్త ఐలయ్య, గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు దర్యాప్తు చేశారు.

# ఎన్నికల సంఘం వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ కు స్వాగతం



నల్లగొండ ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి): లోక సభ ఎన్నికలలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం నల్గొండ జిల్లాకు వ్యయ పరిశీలకులుగా ఐఆర్ఎస్ 2012 బ్యాచ్ కి చెందిన కళ్యాణ్ కుమార్ దాస్ ను నియమించింది. ఈ మేరకు గురువారం అయన నల్గొండ జిల్లా కేంద్రానికి రాగా, ఆర్ అండ్ బి అతిథి గృహంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ పూలబోకేతో స్వాగతం పలికారు. వీరు లోకసభ ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లా వ్యయపరిశీలకులుగా వ్యవహరిస్తారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఆఫీసు ఎదురుగా ఉన్న ఆర్ అండ్ బి అతిథి గృహంలో అధికారిక సెల్ ఫోన్ నెంబర్ 8121446758 లో అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నిక్షల అధికారి దాసరి హరి చందన తెలిపారు.

# తాగునీటి విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా**





నల్లగొండ ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి): అడవి దేవులపల్లి మండలం చిట్యాల టెయిల్ పాండ్ వద్ద ఉన్న ఇన్ టేక్ వెల్ నుండి నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు సరఫరా చేస్తున్న తాగునీటి విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన అడవిదేవులపల్లి మండలం చిట్యాల వద్ద ఉన్న టెయిల్ పాండ్ ఇన్ టేక్ వెల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ తాగునీటికి పరిస్థితిని పరిశీలించారు. ఇన్ టేక్ వెల్ లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాగునీరు, భవిష్యత్తులో అవసరమయ్యే తాగునీరు తదితర విషయాలను అధికారులతో చర్చించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటికి సమస్యలు ఉత్పన్నం కాకుండా తాగునీటి పంపులను ప్రస్తుతం ఉన్న నీటిమట్టానికంటే మరో 10 ఫీట్లు కిందికి దించాలని ఆయన అధికారులకు సూచించారు.ప్రస్తుతం ఉన్న నీటితో తాగు నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేదని,90 ఎమ్ ఎల్ డి నీటిని మిర్యాలగూడ నియోజకవర్గంలోని గ్రామాలు మున్సిపాలిటీకి తాగునీరు వస్తుందని, అదేవిధంగా మరో 60 ఎంఎల్ డి నీరు



సూర్యాపేటకు వస్తుందని అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉన్న నీటిని సక్రమంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ చెప్పారు. అనంతరం ఆయన ఉదయ సముద్రం రిజర్వాయర్ ను తనిఖీ చేసి అక్కడ తాగు నీటి పరిస్థితిని పరిశీలించారు. అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి ఉదయ సముద్రానికి నీటిని విడుదల చేయగా పాయింట్ .54 టీఎంసీ నుండి 1.05 టీఎంసీలకు నీరు పెరిగిందని మూడు నెలలకు సరిపడే తాగునీరు ఉందని జూలై వరకు ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలిపారు. మిషన్ భగీరథ ఇంట్రా సమస్యలు, బల్క్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. ఇంట్రా సమస్యలకు తావు లేకుండా, రోజువారి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం వేసవిలో తాగునీటి సరఫరాకు గాను వేసవి ప్రణాళికలో భాగంగా తాగునీటి సమస్యలు వస్తే ఎదుర్కొనేందుకుగాను అన్ని ఇంట్రా సబ్ డివిజన్ల వద్ద మూడు పంప్ సెట్ లను అదనంగా సిద్ధంగా ఉంచినట్లు ఆయన తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్, రాష్ట్ర మిషన్ భగీరథ ఈఎన్ సి కృపాకర్ రెడ్డి, సీఈ చెన్నారెడ్డి, మిషన్ భగీరథ జిల్లా ఎస్ ఈ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



# ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ

**మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ నల్గొండ పార్లమెంట్ స్థానానికి 4 అభ్యర్థులు 6 సెట్ల నామినేషన్లను దాఖలు**

**నల్గొండ పార్లమెంట్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**

నల్లగొండ ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి): లోకసభ ఎన్నికలలో భాగంగా గురువారం మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా నల్గొండ పార్లమెంట్ స్థానానికి 4 అభ్యర్థులు



6 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు నల్గొండ పార్లమెంట్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. చోల్లేటి ప్రభాకర్ స్వతంత్ర అభ్యర్థిగా 2 సెట్ల నామినేషన్ దాఖలు చేయగా, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తరఫున వారి ప్రతిపాదకులు మాధగోని శ్రీనివాస్ గౌడ్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. సోషలిస్ట్ పార్టీ (ఇండియా) తరఫున రచ్చ సుభద్రా రెడ్డి ఒక సెట్ నామినేషన్ ను, ప్రజావాణి పార్టీ తరఫున లింగిడి వెంకటేశ్వర్లు 2 సెట్ల నామినేషన్ ను దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు.

# యండి జహంగీర్‌ని అధిక మెజారిటీతో గెలిపించండి

**సిపిఐ (ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి**

చిట్యాల ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థి కామ్రేడ్ యం డి జహంగీర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ(ఎం) పార్టీ చిట్యాల మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం నాడు జహంగీర్ గెలుపు కోరుతూ చిట్యాల మండలం సుంకనపల్లి గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంత రైతాంగం కోసం ఫిలాయిపల్లి కాలువ నిర్మాణం కోసం సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా ధర్నాలు, నిరాహార దీక్షలు, ఉద్యమాలు, ప్రజా ప్రతినిధులపై ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించడం జరిగిందని, జహంగీర్ నాయకత్వాన ఫిలాయిపల్లి నుండి నల్లగొండ వరకు పాదయాత్ర చేసి ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి పిలాయిపల్లి కాలువను సాధించుకున్న ఘనత సిపిఐ



(ఎం) పార్టీ దేననీ తెలిపారు. బిజెపి, కాంగ్రెస్, టీఆర్ఎస్ లాంటి పార్టీలన్నీ ప్రైవేటీకరణ విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతున్నారని, ఒకవైపు అంబానీ, ఆదానీలకు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతూనే మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ బిజెపి ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని, మతాన్ని అడ్డుపెట్టుకొని ఓట్లు రాబట్టాలని పన్నాగాలు పన్నుతున్నారని, డీజిల్, పెట్రోల్,వంట గ్యాస్



వంటి నిత్యవసర దరలను విచ్చలవిడిగా మోయరాని భారాలతో పేదల నడుములు విరగ్గోడుతున్నారని, మతాన్ని, దేవుడిని అడ్డంపెట్టుకొని ఓట్లు గుంజుకుంటుందని, ప్రజా వ్యతిరేక బిజెపి, కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ సుంకనపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పంతంగి నరసింహచారి, కొసనం లింగారెడ్డి, చిట్టిప్రోలు జనమే జయ, కత్తుల నరసింహ, యాదయ్య, బిక్షపతి, మల్లయ్య, శ్రీరాములు, ఐలయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి ప్రాంతాన్ని పగబట్టిన భానుడు

**రోజురోజుకు ఉష్ణోగ్రత తీవ్రతరం**

**ఎండలు, వడగాలులకు అల్లాడుతున్న జనం**

**జిల్లాలోనే నాంపల్లిలో అత్యధిక ఉష్ణోగ్రత 44.8లీనమోదు**

**వాతావరణంలో జరిగే మార్పులే అధిక ఉష్ణోగ్రతలకు ప్రధాన కారణం అంటున్న అధికారులు**

**నీళ్లు అధికంగా తీసుకోవాలి**

నాంపల్లి,ఏప్రిల్,18(ప్రజాజ్యోతి): నాంపల్లి పట్టణ ప్రాంతాన్ని భానుడు పగబట్టినట్టుగా అనిపిస్తుంది. నల్లగొండ జిల్లాలోనే నాంపల్లి మండలంలో గురువారం 44.8లీడిగ్రీల ఉష్ణోగ్రత అత్యధికంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఒకప్పుడు రామగుండంలో 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యేది. అదే ఉష్ణోగ్రత ఇప్పుడు నాంపల్లి మండలం కేంద్రాల్లో నమోదు కావడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఎన్నడూ లేని విధంగా మండల కేంద్రంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు కావడం గమనార్హం. ఈ అధిక ఉష్ణోగ్రత, వడగాలులకు వృద్ధులు, చిన్నపిల్లలే కాకుండా మధ్య వయసు వారు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంట్లో అగడి, ఉబ్బరింపు, బయట వడగాలులకు ఉండలేక ఎక్కడ ఉండాలో తెలియక ప్రజలు సతమతమవుతున్నారు.ఇది ఇలాగే కొనసాగితే పరిస్థితి ఏమిటని ప్రజలు సందిగ్ధంలో పడ్డారు.అలాగే బుధవారం మండలం కేంద్రంలో 44.7లీ, నిడమనూరు, దామరచర్ల మండలాలలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. రోజురోజుకు వాతావరణంలో జరిగే మార్పులే ప్రధాన కారణం అంటున్నారు అధికారులు. ఉష్ణోగ్రత తీవ్రంగా నమోదు అవుతుందని సూచిస్తున్నారు. నాంపల్లి పట్టణ ప్రాంతాన్ని భగభగమని భానుడు పగబట్టినట్లుగా రోజురోజుకు ఉష్ణోగ్రత తీవ్రతరం అవుతుంది. ముఖ్యంగా మధ్యాహ్న సమయం నుంచి రాత్రి 10 గంటల వరకు వడగాలులు అధికంగా విస్తున్నాయి. ఉష్ణోగ్రత కంటే వడగాలుల ప్రభావమే ఎక్కువగా ఉందని అంటున్నారు. స్థానికుల



అభిప్రాయం మేరకు ఉదయం 8 గంటలకు మొదలైన సూర్యుని ప్రతాపం, సాయంత్రం 6 గంటల వరకు తన విశ్వరూపాన్ని సూర్యుడు భగభగ నిప్పులు బాను కురిపిస్తున్నాడని తెలిపారు.ఈ ఎండలు మేము తట్టుకోలేము బాబోయి అంటూ వాపోతున్నారు. ఈ తీవ్రమైన ఎండలు, వడగాలులకు ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు వైద్యులు సూచిస్తున్నారు. అధికంగా నీళ్లు త్రాగాలని, నీడ పాటున ఉండాలని, అవసరమైతే తప్ప బయటకి వెళ్ళొద్దని, ఒకవేళ వెళ్లిన గొడుగులు ఉపయోగించాలని వైద్యులు, అధికారులు సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలే కాకుండా మధ్య వయసు వారు కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు.

# భువనగిరి పార్లమెంట్ అభ్యర్థులుగా నామినేషన్లకు సిద్ధమైన అభ్యర్థులు

**భారీ జన సమీకరణలకు సిద్ధమవుతున్న పార్టీలు..**

**ఈనెల 19న సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్..**

**ఈనెల 21న కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి...**

**ఈనెల 22న బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ కురుమ..**

**ఈనెల 23న బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్...**

**నేడు నామినేషన్ వేసిన సంస్థాన్ నారాయణపురం మండల వాసి అడ్వకేట్ నర్రి స్వామి**







సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి) : పార్లమెంట్ అభ్యర్థులుగా నామినేషన్లు వేయడానికి అన్ని ప్రధాన పార్టీల అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభంతో గ్రామాలలో ఎన్నికల కోలాహలం ప్రారంభమవుతున్నట్లే. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి నామినేషన్ ప్రక్రియలో పాల్గొనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు. అన్ని ప్రధాన పార్టీలకు ముఖ్య నాయకులు, కేంద్ర నాయకులు, మాజీ మంత్రులు, హాజరుకానున్నారు. ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగనున్నది. ఇప్పటివరకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో తల మునుకలై అభ్యర్థులను ఎంపిక చేసుకున్న పార్టీలు ఇక నామినేషన్ల పర్వం కోసం సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాలు, మండలాల వారిగా పార్టీల సమన్వయ సమావేశాలను నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియకు భారీ ఎత్తున జన సమీకరణ చేయడానికి అన్ని ప్రధాన పార్టీలు తమ బలగాలను సిద్ధం చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జిగా మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ నియమించారు. ఆయన ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలతో కలిసి అన్ని నియోజకవర్గాలలో అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని వెంట తీసుకొని సమన్వయ సమావేశాలను నిర్వహించి కార్యకర్తలలో ఉత్సాహం నింపుతున్నారు. ఈనెల 21న భారీ స్థాయిలో కార్యకర్తలను సమీకరించి నామినేషన్ పత్రాలను దాఖలు చేసి బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారు. ఈ నామినేషన్ ప్రక్రియలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ నెల 19న సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ భారీ స్థాయిలో నామినేషన్ వేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నామినేషన్ సందర్భంగా సిపిఎం కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం లు హాజరుకానున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ కురుమ ఈనెల 22న నామినేషన్ వేయనున్నారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీని ఏర్పాటు చేస్తున్నారు. ఈ నామినేషన్ ప్రక్రియకు మాజీ మంత్రి కేటీఆర్, సూర్యాపేట ఎమ్మెల్యే ,మాజీ మంత్రి గుంతకల్లు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు హాజరు కారున్నారు. ఈనెల 23న బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ వేయనున్నారు. ఈ నామినేషన్ ప్రక్రియలో ఎంపీ లక్ష్మణ్ తో పాటు రాష్ట్ర , కేంద్ర నాయకులు హాజరుకానున్నారు. అన్ని పార్టీల అభ్యర్థులు భారీ స్థాయిలో కార్యకర్తలను సమీకరించి నామినేషన్ వేయడానికి సిద్ధమవుతున్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజే సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన అడ్వకేట్ నర్రి స్వామి కురుమ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు.